بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V, 14.03.2025 (Telugu)**

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హదీసులు, హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఉపదేశాల ఆధారంగా పవిత్ర ఖుర్ఆన్ ప్రాముఖ్యత, శుభాల విజ్ఞానపూర్వక ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 14.03.2025 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, (సిర్రె) ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశం

أَشۡهَدُ أَنۡ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ۔
بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ۔ إِيَّاكَ نَعۡبُدُ وَإِيَّاكَ
نَسۡتَعِيۡنُ۔ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ۔ صِرَاطَ الَّذِيۡنَ أَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ۔

---

తషహ్హుద్, తఅవ్వుజ్, ఫాతిహా అధ్యాయం పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు. అల్లాహ్ తఆలా కృపానుసారం మనం రమజాన్ ద్వితీయ సప్త రోజులలో ఉన్నాము. పవిత్ర ఖుర్ఆన్‌కు రమజాన్‌తో ప్రత్యేక అనుబంధం ఉన్నదని అల్లాహ్ తఆలా పేర్కొనెను. అల్లాహ్ తఆలా ఇట్లనెను. మానవులకు హితపోదేశముగా స్పష్టమైన నిరూపణములతో ఖుర్ఆన్ రమజాన్ మాసములో అవతరింపబడినది. కావున ఈ నెలలో పవిత్ర ఖుర్ఆన్‌ను అధికంగా పఠించాలని మనకు సూచించబడెను.

ఈ కాలములో అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం కూడ శ్రద్ధ కల్పించారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఇటువైపు ప్రత్యేకంగా సూచించారు. అనగా ఈ శుభప్రద నెలలో పవిత్ర ఖుర్ఆన్‌ను అధికాధికంగా పఠించవలెను. హజ్రత్ జిబ్రాయీల్ (అ) ప్రతి సంవత్సరం అప్పటికే అవతరింపబడిన పవిత్ర ఖుర్ఆన్‌ను ఒకసారి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పూర్తిగా పఠించేవారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చివరి సంవత్సరంలో రెండు సార్లు పూర్తిగా పఠించారు.

పవిత్ర ఖుర్ఆన్ ప్రాముఖ్యత రమజాన్‌తో కలిసి చాలా ఎక్కువ గలదు. ఈ విషయంను ఎల్లప్పుడు గుర్తుంచుకోవలెను. పవిత్ర ఖుర్ఆన్‌ను చదవడం. వినడం పట్ల కృషి చేయవలెను. మన మస్జిదులలో పవిత్ర ఖుర్ఆన్ దురూస్ (పాఠాల) ఏర్పాటు చేయబడుతుంది. తరావీహ్ ఏర్పాటు కూడ చేయబడుతుంది. పవిత్ర ఖుర్ఆన్ పఠనం వైపు అధిక శ్రద్ధ చూపబడుతుంది. ఎమ్.టి.ఏ.లో ప్రతి రోజు పవిత్ర ఖుర్ఆన్ పఠనం ప్రసారం చేయబడుతుంది. దానిని కూడ వినవలెను. పవిత్ర ఖుర్ఆన్ ఆరంభంలోనే అల్లాహ్ తఆలా ఇట్లు ఉపదేశించెను. ఈ గ్రంథంలో ఎలాంటి సంశయం లేదు. నిష్ఠాపరులకు మార్గదర్శకం ఇచ్చునది. కనుక నిష్టాపరతను అవలంభించుటకు, ఒక స్వచ్ఛమైన విశ్వాసి అగుటకు ఈ గ్రంథంను ఆచరించుట అనివార్యమని నిర్ణయించెను. స్వచ్ఛమైన విశ్వాసి అగుటకు రమజాన్‌లో ప్రత్యేక శ్రద్ధ కలుగుతుంది. నిష్టాపరతను పొందుటకు ప్రత్యేక ప్రయత్నం చేయబడుతుంది. ఇందుకు పద్ధతిని అల్లాహ్ తఆలా బోధించాడు. కృషి, ఆశయం ఉన్నచో పవిత్ర ఖుర్ఆన్‌ను అధికంగా పఠించండి, దానిని పాటించుటకు కృషి చేయండి.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లు ఉపదేశించారు. ఈ (పవిత్ర ఖుర్ఆన్) శుభాలు, ప్రయోజనాలు సదా కొనసాగుతున్నాయి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హయాంలో ఉన్నట్లే ప్రతి యుగంలో స్పష్టంగా ప్రకాశిస్తుంటాయి. కావున రమజాన్‌లో పవిత్ర ఖుర్ఆన్‌ను పఠించుటకు ప్రత్యేక శ్రద్ధ వహించినట్లే దాని బోధనను ఆచరించుటకు కూడ ప్రయత్నించవలెను. రమజాన్‌లో ప్రతి ఒక్కరు తమ తమ శక్తి మేరకు పవిత్ర ఖుర్ఆను పఠిస్తుంటారు. పూర్తిగా ఒక సారి పఠించలేని వారు కూడ ఎంతో కొంత రమజాన్ రోజులలో పఠించుటకు తప్పక ప్రయత్నిస్తుంటారు. రమజాన్‌లో కనీసం ఒక్కసారైనా పూర్తి ఖుర్ఆన్‌ను పఠించుటకు ప్రతి ఒక్కరు ప్రయత్నించవలెను. ఇదే విధంగా పవిత్ర ఖుర్ఆన్ అనువాదం, విశ్లేషణను కూడ పఠించుటకు శ్రద్ధ చూపవలెను. తద్వారా మనకు మంచి, చెడు గురించి అవగాహన కలుగుతుంది.

పవిత్ర ఖుర్ఆన్ చాలా కష్టమైన గ్రంథమని కొందరు భావిస్తారు. వాస్తవానికి ఉపదేశం కొరకు మేము పవిత్ర ఖుర్ఆన్‌ను చాలా సులభంగా చేశాము, ఎవరైనా గుణపాఠం పొందువాడు గలడా అని అల్లాహ్ తఆలా తెలిపినాడు. ఇది అల్లాహ్ తఆలా ప్రకటన. నేను పవిత్ర ఖుర్ఆన్‌లో సులభమైన బోధన అందించానని అతడు తెలుపుతున్నాడు. ఈ ఉపదేశంను పూర్తిగా పాటించుటకు శక్తిమేర ప్రయత్నించవలెనని నేను మీకు ఉపదేశిస్తున్నాను. పవిత్ర ఖుర్ఆన్‌ను అర్థం చేసుకొనుటకు ప్రతి యుగంలో అల్లాహ్ తఆలా బోధకులను కూడ సృష్టించాడు. ఈ యుగంలో హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంను అల్లాహ్ తఆలా పంపించాడు. వారు అలైహిస్సలాం మనకు అన్నిటిని బోధించారు. ఇప్పటికి మనం దానిని ఆచరించనిచో ఇది మన దురదృష్టమగును.

ఇదే విధంగా ఖలీఫాల విశ్లేషణలు కూడ ఉన్నాయి. హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) గారు తఫ్సీరె కబీర్ వ్రాశారు. ఇందులో చాలా విషయాలున్నాయి. ఇంకా వేరే అనువాదాలు, విశ్లేషణలు సైతం ఉన్నాయి. తఫ్సీరె సఘీర్ ఉంది. ఇందులో చాలా విషయాలున్నాయి. ఇలాగే జమాఅత్‌లో వివిధ భాషలలో అనువాదాలు కూడ చేయబడుతున్నాయి. కావున రమజాన్‌లో మనం పవిత్ర ఖుర్ఆన్‌ను పఠించుటకు ప్రయత్నించినట్లే అనువాదాలు, విశ్లేషణలను, దాని భావాలను, ఆదేశాలను కూడ అర్థం చేసుకొనుటకు, వాటిని ఆచరించుటకు మనం కృషి చేయవలెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. బాల బాలికల ఆమీన్ కొరకు ప్రజలు నా వద్దకు వస్తుంటారు. వారు కూడ ఇట్లు గుర్తుంచుకోవలెను. పిల్లలకు పవిత్ర ఖుర్ఆన్ నేర్పించి మీరొక బాధ్యతను నెరవేర్చారు. కాని పవిత్ర ఖుర్ఆన్ పఠనం, దానిని ఆచరించు ఉత్సాహం, ప్రేమ కల్పించాల్సిన బాధ్యత కూడ మీదే. తాను స్వయంగా కూడ, తన భార్యా, పిల్లలు కూడ పవిత్ర ఖుర్ఆన్‌ను పఠించుటకు, దానిని చదవడంతో పాటు అనువాదం వైపు కూడ శ్రద్ధ కలగాలని ప్రతి అహ్మదీ చింతించవలెను.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లు ఉపదేశించారు. అధిక ముస్లింలు పవిత్ర ఖుర్ఆన్‌ను విడిచిన మాట నిజమే. అయినను దాని కాంతులు, శుభాలు, దాని ప్రభావాలు ఎల్లప్పుడు తాజాగా కలకల లాడుతుంటాయి. దీనిని నిరూపించుటకు ఇప్పుడు నేను పంపబడ్డాను. పవిత్ర ఖుర్ఆన్‌ను విడిచిపెట్టిన యెడల సఫలం అసాధ్యం, కష్టతరమైన విషయమగును. ఇప్పటి ప్రజలు అన్వేషిస్తున్న ఇటువంటి సఫలం కేవలం ఊహాజనితమే.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించారు. పవిత్ర ఖుర్ఆన్‌ను పఠిస్తు దానిని ఆచిరించిన విశ్వాసి ఉదాహరణ ఒక ఫలం లాంటిది. దాని రుచితో పాటు దాని సువాసన కూడ మంచిగా ఉండును. పవిత్ర ఖుర్ఆన్ చదవకుండా దానిని ఆచరించు విశ్వాసి ఉదాహరణ ఖర్జూరము లాంటిది. దాని రుచి బాగుంటుంది కాని దానికి సువాసన ఉండదు. పవిత్ర ఖుర్ఆన్‌ను పఠిస్తున్న దాంబికుని ఉదాహరణ ఒక మొక్కతో ఇవ్వబడెను. దాని సువాసన మంచిగా ఉంటుంది. కాని దాని రుచి చేదుగా ఉంటుంది. పవిత్ర ఖుర్ఆన్ చదవని దాంబికుని ఉదాహరణ చేదు ఫలంతో ఇవ్వబడెను. దాని రుచి చేదుగా ఉంటుంది. దాని వాసన కూడ చేదుగా ఉంటుంది.

మరో కథనంలో ఇట్లు గలదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ప్రజలలో కొందరు దైవ మిత్రులుగా ఉంటారు. కథకుడు ఇట్లు ఉల్లేఖించెను. దేవుని మిత్రులు ఎవరు? అని మేము అడిగినాము. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. పవిత్ర ఖుర్ఆన్ వారు దేవుని మిత్రులు, దేవుని ప్రత్యేక దాసులు. అనగా పవిత్ర ఖుర్ఆన్‌ను చదువుతు దానిని ఆచరించువారు. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. పవిత్ర ఖుర్ఆన్ ప్రకారం జీవితం గడిపేవారు సఫలమైతారు.

ముస్లిముల ఇప్పటి పరిస్థితుల దృష్ట్యా నలు వైపులలో అశాంతి రాజ్యమేలుతుంది. ప్రభుత్వాలు పౌరులతో యుద్ధం చేస్తున్నాయి, పౌరులు ప్రభుత్వాలపై దాడులు చేస్తున్నారు. ఇదంతా పవిత్ర ఖుర్ఆన్‌ను వీడిన ఫలితమే. చెప్పుకోవడానికి ఇరువురి చేతులలో ఖుర్ఆన్ ఉంది. కాని ఇరువురు పవిత్ర ఖుర్ఆన్ బోధన నుండి దూరమున్నారు. పవిత్ర ఖుర్ఆన్‌ను పాటించువారైనచో ఇలా ఎన్నటికి ఈ విషయాలు జరిగేవి కావు. ఈ కాలములో అల్లాహ్ తఆలా తన ప్రతినిధిని పంపాడు. అతణ్ణి వీరు తిరస్కరించారు. అతణ్ణి అంగీకరించుటకు వీరు సిద్ధంగా లేరు. ఇలాంటి పరిస్థితిలో వీరు ఖుర్ఆన్ నుండి ఎప్పటికి లబ్ది పొందలేరు.

హుజూర్ అలైహిస్సలాం ఇట్లనిరి. గుర్తుంచుకోండి! పవిత్ర ఖుర్ఆన్ స్వచ్ఛమైన శుభాల చెలిమి, మోక్షనకు నిజమైన కారణం, పవిత్ర ఖుర్ఆన్‌ను ఆచరించకపోవడం ఈ ప్రజల తప్పిదమే.... ఇప్పటికైనా వారు ఈ చెలిమను అద్భుత వరంగా భావిస్తు దానిని గౌరవించుట వారికి అనివార్యం. దీనిని ఆచరించుట మాత్రమే దీని గౌరవం. అనంతరం అల్లాహ్ తఆలా ఎలా వారి ఆపదలను, కష్టాలను దూరం చేస్తాడో చూడవచ్చును.

ముస్లిముల పరిస్థితిని బట్టి వారు పవిత్ర ఖుర్ఆన్ బోధన నుండి దూరమైపోయారు, వారు పవిత్ర ఖుర్ఆన్‌ను విడిచిపెట్టారు, దానిని ఆచరించరు, పవిత్ర ఖుర్ఆన్ పట్ల ప్రేమ గలదని కేవలం ప్రకటిస్తారని భావించవచ్చును. పవిత్ర ఖుర్ఆన్ చదవకూడదని పాకిస్తాన్‌లో వీరు అహ్మదీయులపై ఆంక్షలు విధించారు. వీరు స్వయంగా దానిని ఆచరించరు, అహ్మదీయులపై ఎన్ని ఆంక్షలు విధించినా పవిత్ర ఖుర్ఆన్ బోధనను వీరు మా హృదయాల నుండి తొలగించలేరు. వీరు ఎంత ఒత్తిడా చేసినా, దీని ప్రేమను వీరు మా హృదయాల నుండి తీసివేయలేరు.

ఈ కాలంలో అహ్మదీయులపై గల అత్యంత పెద్ద బాధ్యత, అహ్మదీ ముస్లింలపైగల కర్తవ్యం ఏమనగా వీరు పవిత్ర ఖుర్ఆన్‌ను ఆచరించవలెను. తద్వారా వీరి ఆచరణను ముస్లిమేతరులు చూసి నిజమైన ఇస్లాం బోధనను, పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాలు ఏమిటో అర్థం చేసుకోగలరు. ఇందులో శాంతి,

భద్రత, అనురాగం, అభిమాన ఆదేశాలు గలవు. కావున అహ్మదీయులు ఇటువైపు చాలా శ్రద్ధ చూపవలసిన అవసరమున్నది.

ఒక కథనంలో ఇట్లు గలదు. ఒకసారి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు జిబ్రాయీల్ వచ్చి ఇట్లు చెప్పెను. త్వరలోనే చాలా పీడనములు ఏర్పడతాయి. ఈ పీడనముల నుండి ఎలా మోక్షం లభించును? అని ప్రశ్నించబడెను. పవిత్ర ఖుర్ఆన్ ద్వారా ఈ పీడనముల నుండి మోక్షం పొందవచ్చునని జిబ్రాయీల్ బదులిచ్చెను. హుజూరె అన్వర్ ఇట్లనిరి. మనం తమను, తమ సంతానంను రక్షించుకొనుటకు పవిత్ర ఖుర్ఆన్ వైపు దృష్టి సారించాల్సిన అవసరమున్నది. అప్పుడే మనం మార్గదర్శకం పొందగల, పీడనముల నుండి తప్పించుకోగలం, అల్లాహ్ తఆలా మన కొరకు అవతరింపజేసిన ఆదేశాలను కూడ అర్థం చేసుకోగలం.

పవిత్ర ఖుర్ఆన్‌ను గట్టిగా చదువు వ్యక్తి బహిరంగంగా దానం చేయువాని వలె ఉండును. పవిత్ర ఖుర్ఆన్‌ను రహస్యంగా చదువు వ్యక్తి రహస్యంగా దానం ఇచ్చు వ్యక్తి వలె ఉండును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. దానము వలన ఆపదలు, ప్రమాదాలు, పీడనములు దూరమైతాయని హదీసులలో ప్రస్తావించబడిన విషయంను మన గుర్తుంచుకోవలెను. పవిత్ర ఖుర్ఆన్‌ను అర్థం చేసుకొని చదవడం దానం వలె ఆమోదించబడును. దీని శుభాల వలన మానవుడు పీడనముల నుండి రక్షించ బడును.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. హృదయం కఠినంగా ఉన్నచో దానిని మృదువుగా చేయు పద్ధతి ఏమనగా పవిత్ర ఖుర్ఆన్‌ను పదే పదే చదవవలెను. ఎక్కడెక్కడ దుఆ ఉంటుందో ఈ దైవ కరుణ నాకు కూడ లభించాలని అక్కడ విశ్వాసి ఆశిస్తాడు. పవిత్ర ఖుర్ఆన్ ఒక తోటను పోలి ఉన్నది. ఒక చోట నుండి మానవుడు ఒక రకమైన ఫలంను సేకరిస్తాడు, మరల ముందుకు వెళ్లి మరో రకమైన ఫలంను సేకరిస్తాడు. కావున ప్రతి సందర్భంను బట్టి దానిని సద్వినియోగం చేసుకోవలెను.

ఖుత్బా చివరలో హుజూరె అన్వర్ ఇట్లనిరి. రమజాన్ రోజులలో మనం పవిత్ర ఖుర్ఆన్ వైపు ప్రత్యేక దృష్టి సారిస్తాము. కావున ఈ శ్రద్ధను మేము ఎల్లప్పుడు కొనసాగిస్తామని, దీనిని ఆచరించుటకు మేము దృష్టి సారిస్తామని, ఖుర్ఆన్ చదవాలని తమ పిల్లలకు కూడ చెప్తామని మనం ప్రతిజ్ఞ చేయవలెను. ఇలా చేసినప్పుడు మన జీవితాలు ఎల్లప్పుడు సఫలమైతాయి. ఇందుకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! ఆమీన్

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ ـ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا ـ مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ ـ وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ ـ عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَأْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِی الْقُرْبٰی وَيَنْهٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ ـ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ ـ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ ـ